
"దివాణం నుంచి ఏ కబురూ తెలియ నేదు" తనో తానుగా అనుకుంది లక్ష్మి.

బూడదరంగు పొగ సుళ్ళుసుళ్ళుగా తిరుగుతూ ముంజూరును దాటి బైట కొస్తోంది. సనసన్నగా కమ్ముకొస్తున్న మసక చీకటి మెల్లగా బయట కొస్తున్న పొగతో కల్సిపోయి రెమ్మ ఒకటిగా మారుతోంది.

"పుక్కు మాలిన పొగ. ఊపిరి సలప నివ్వటంనేదు" చిరాగ్గా గొణుక్కుంది

ఎర్రగా మండింది పొయ్యి. కొరకంచుల్ని తాటి పుల్లల్ని ముందుకు తోస్తూ ఆ మండిన మంటని ఇంకా ఎగదొయ్యటానికి ప్రయత్నం చేసింది లక్ష్మి.

మంటలు బాగా రాజుకుని ఒక్కసారి పైకి లేచాయి. చీకటిని చీల్చుకుంటూ వెల్తురు. ఆ వెలుగులో పొయ్యి మీద వంట కుండ. ఆ పక్కన సిల్వరు బిందె. లొత్తలు పడిన రెండు సిల్వరు గ్లాసులు ఓ పక్క కిరసనాయిలు బుడ్డీ మొదలైన సంసార మంతా వుంది.



# దాట్లనారాయణమూర్తిరాజు

# దివాణం దేవుళ్ళు

లక్ష్మి కళ్ళలోకి, నోట్లోకి దూరిపోతున్న దట్టమైన పొగను రెండుచేతుల్తో వారిస్తూ నీళ్ళు తిరుగుతున్న కళ్ళను పైటచెంగుతో తుడుచుకుని, పొయ్యి రాజెయ్యింది లక్ష్మి

రెండు మూడు సార్లు గొట్టంతో "వుఫ్ వుఫ్" అని వూదగా ఒక్కసారి భగ్గున


తలవంచి వీధివేపు చూసింది.

మసక చీకటి. రోడ్డు మీదున్న, ఎలక్ట్రిక్ దీపం కూడా అలవాటుగా వెలగటం మానీ

---

*డబ్బుగలవారి సేవకు జీవితమర్పించి కర్తవ్యం మరచిన తండ్రీ, తీయని భవిష్యత్తు తీరని కలగా మిగిలిన కన్నకూతురు కథ!*

---




పించి ఎకల్లోని బుడ్డిదీపాల వెల్తురులో రోడ్డుమీద బోసిగా ఆడుకుంటున్న చిన్న పిల్లల గోల. పొలాల్లోంచి తిరిగొచ్చి వంట ప్రయత్నాలు చేసున్న పల్లెపడుచులు. వాళ్ళ మాటలు, వుండుండి పశువుల అరుపులూ అన్నీ వినబడుతున్నాయి.

"ఇంకా రానేదు" అనుకుంది లక్ష్మి

ఇంకా రానివాడు లక్ష్మితండ్రి సింహాచలం. గుమ్మం ముందుకి మున్జూరు దగ్గర కొచ్చి ఆ వీధి చివరివేపు చూస్తూ కూచుంది చీకట్లోంచి చాలామంది నడుచుకుంటూ వస్తున్నారు. ఆ వచ్చేగాళ్ళ మాటలు వినపడుతున్నాయి తప్ప ఆకారాలు స్పష్టంగా కనబడటంలేదు. దగ్గరకొస్తేగానీ పోల్చుకోలేక పోతోంది. తండ్రి వస్తున్నట్టయితే ఆ మాటల్ని ఆనవాలు పటడానికన్నట్టు అందరి మాటలూ శ్రద్ధగా వింటూ కూచుంది.

తండ్రి రావటంలేదు.

అటు పొయ్యి దగ్గర వంటపని చేస్తూ. ఇటు వీధిలోకొచ్చి చూస్తూ అలా వంట పూర్తిచేసేసింది లక్ష్మి. వంటకుండ. కూర గిన్నె, కర్రతెడ్డు అన్నీ గదిలో పడేసి. తలుపుకి గొళ్ళెం పెట్టి. మళ్ళీ గుమ్మంలో కూచుని చూడసాగింది

వీధి మొదట్లో రామ మందిరంలో దీపాలు వెలిగించేరు. ఆ అరుగు మీద ముగ్గురు, నలుగురు చతికిలపడి ఏవో కబుర్లాడుకుంటున్నారు. వాళ్ళ మాటల్ని వింటూ ఇళ్ళల్లోంచి వీధిలోకి పడే కిరసనాయిలు దీపాల సన్నని వెలుగులో అస్పష్టంగా కనబడే దారి చివరికంటా చూపుల్ని గుచ్చుతూ చూస్తోంది లక్ష్మి.

అటూ ఇటూ తిరుగుతూ. వుండుండి అరిచే కుక్కల అరుపులు. పసిపిల్లల ఏడుపులూ. అగురోళ్ళ గడపలో వీధిలో పిల్లలకు పెద మాస్టారు పెద్దగా అరుస్తూ చెప్పే పాఠం. కొట్లాడుకుంటూ, కిచులాడుకుంటూ పిల్లల గోల.

ఎవరో వస్తున్నారు. వెళ్తున్నారు తండ్రి వస్తున్నట్టు అలికిడిలేదు.

గుమ్మంలో రాటకి చేరబడి, కళ్ళుమూసుకుని అన్నీ వింటున్న లక్ష్మి ఎవరి అడుగుల శబ్దానికో గభాల్న కళ్ళుప్పి చూసింది.

తండ్రి కాదు.

"ఏవేలప్పా.. బావు కనిపించినాడేటి" పక్కింట నర్సమ్మను అడిగింది.

"అవుపించనేదే.. ఆ మారాజుగలా వుంటే. ఆడికిళ్ళూ వాకిలీ అవుపిస్తాదేటే.. బాబుగోరికి మరీ పెమాదంగా వుందట...." తన పాకలోకెళిపోయింది నర్సమ్మ.

"కోడి కూయకముందే ఎళ్ళినాడు.... కబురు కూడా నేదు.. సద్ది కొస్తానన్నాడు. రానేదు.. మద్దేన్నం తిండకీ రానేది. రేత్రికి మరి రాడేమో...." దిగులుగా అనుకుంది లక్ష్మి.

పెద్ద మేస్టురి పాఠం ఆపి "ఒరే పిల్లలూ, ఇవాల్టికి సాలు. ఎల్లుండి ఒరే అప్పుడూ దీసం నాతోతే" అని చెప్పడం వినిపించింది లక్ష్మికి. "అందాల రావుడు. ఇందీవర శ్యావుడు. ఇనకులాబ్ధిసోవుడు" ఎవరో రామమందిరంలోంచి గొంతెత్తి పాడుతున్నారు.

చీకట్లో వూరంతా నిద్రపోయింది.

ఆకలేస్తున్నా. ఎందుకో తిండి తినబుద్దెయ్యక. ఆ చీకట్లో అలా చాలా సేపు కూర్చుని "మరి తండ్రి రాత్రికి రాడని నిర్ధారణ చేసుకుని గడపలోని నులక మంచాన్ని పైటకు లాక్కుని పడుకోడానికి ప్రయత్నం చేసింది లక్ష్మి.

కళ్ళు పొడుచుకుందామన్నా రెప్పల మీదకి నిద్రరావటంలేదు. ఎక్కడ ఏ చప్పుడైనా ఆ చప్పుడు అడుగుల చప్పుడేమో. ఆ అడుగులు తండ్రివేమోనని ఆత్రతతో లేచి చూస్తూ మళ్ళీ నిరాశతో మంచానికి చేరబడి పోతోంది.

చాలా సేపు పాటలు పాడి పాడి అల్సిపోయి. పొద్దం ఆపేసాడు రామమందిరం లోని మనిషి. వూరంతా నిశ్శబ్దంగా తన్లో తాను ముడుచుకున్న తాబేల్లాగుంది.

దొంగల్లా అకస్మాత్తుగా వచ్చి కప్పేస్తున్న మబ్బుల్నుండి తప్పించుకుంటూ చంద్రుడు. చంద్రుణ్ణి ఎలా ఆ దొంగలబారి నుండి రక్షించాలో తెలిని చుక్కలు.

లక్ష్మికి నిద్ర రావటం లేదు.

చేతులు గుండెల మీద వేసుకొని కొండంత ఆకాశాన్ని చూస్తూ ఆలోచిస్తున్న లక్ష్మికి వెంకడు మాటలు వినబడ్డాయి. దివాణం నుంచి గుడిసెకు సగం రాత్రప్పుడు వచ్చేడు వెంకడు.

"ఎంకన్న మావ" ఆత్రంగా పిల్చింది లక్ష్మి

"ఏవే లచ్మి కునుకేస్నావేమోననుకున్నాను...." గట్టిగా అన్నాడు వెంకడు.

"ఏట్రా మావ.. రేత్రికి బావు రాడా?" గబుక్కున మంచమ్మీంచి లేచి అడిగింది.

"రేత్రికి మరి రాడు.... పెదబాబుగోరికి చనాలమీదుంది....నాకే ఇప్పటిదాకా తీరికయింది గాము. మీ యత బెంగడతాదని సినబాబుగోరికి సెప్పొచ్చాను" అన్నాడు వెంకడు. మళ్ళీ వెంకడే అన్నాడు:

"నిన్ను కూడు తినేసి, బయంనేకండా, ఒల్లక తొంగోమని. సెప్పినాడు మీ బావు...." వెంకన్న పాకలోకి వెళిపోయేడు.

"ఒంట్లో బాగునేకండా ఎళ్ళేడు. ఎలా వుందో ..ఏటో...మద్దేన్నం తిండితిన్నాడో నేడో....టీ నీళ్ళయినా తాగేడో నేడో" ఆ గొంతులో కనపడని దిగులుంది.

"తిన్నాడో నేడో.....నా కెరకనేదు.... అరిజెంటుగా ఇజీనారం మెల్లేన్నేను...." వెంకడు ముద్ద నోట్లో పెట్టుకుంటూ చెప్పేడు

తండ్రి విషయం వెంకణ్ణేకాదు. ఎవర్నడిగినా ఆ వూల్లో అందరూ ఒకలే చెబుతారు.

"ఆడా వట్టి పిచ్చోడు.. కుక్కగాడు.." నిజమే:

తన తండ్రి కు(?)... పిచ్చోడే!

అందరూ అనుకోవడం. వూహ తెల్సినదగ్గర్నించి తనకి బాగా తెల్సు తండ్రికి తండ్రి. తనకు తాత ఆ దివాణంలోనే. ఆ పెదరాజుగోరి కసేరీ కాపలా కాసి. ఆ లోగిల్ని నమ్ముకునే బ్రతుకు వెళ్ళబుచ్చాట్ట. తాత పోయాడు. అప్పటికి తండ్రి వయసు చాలా చిన్నగట. ఏకాకిగాణ్ణి పెదరాజు గోరె చేరదీసారు. ఒంటిగాణ్ణి చేరదీసి పెదచేసి. పెళ్ళి చేసింది ఆయనేట. తను పుట్టిన రెండు సంవత్సరాలకు తల్లికి జబ్బు చేసి చనిపోయిందట. అప్పుడప్పుడు తండ్రి చెప్పిన మాటలవి.

'ఆళ్ళ దగర ఇసివాసంగా బతకాలిగాని, ఆళ్ళకి మనం అంతకంటె ఏం సెయ్యగలవే లచ్చీ"-ఆ మాటల్లో ఎంత భక్తి. ఎంత విశ్వాసం ఎంత అమాయకత్వం

"గోసి కట్టిణంచీ ఆరి మొఖాసాలోనే పడున్నాను మంచైనా చెడైనా ఆరే .... ఆరి పాదాల్ని నమ్ముకుంటే బతుకిలా తెల్లారి పోద్ది .... అది సాలా ....'' తన తండ్రికి అంతకంటె మించిన కోరికల్లేవు

ఎదిగిన కూతుర్ని ఇంట్లో పెట్టుకుని. పెళ్ళి సంబంధాలేవీ చూడనందుకు. తను వాళ్ళే "ఒరేయ్ సిమ్మా. లచ్మి పెళ్ళి సెయవేట్రా" అని తన పెళ్ళు సెత్తినప్పుడు—

"సెయ్యనూ....ఎందుకు సెయ్యన్రా.... నా బాబుగోరు సల్లగా చూస్తే....నా కూతురు పెళ్ళికేట్రా బంగారంగా జరుగుద్ది" ఎంత ఆత్మవిశ్వాసం తండ్రికి.

ఒక రోజు తండ్రి తనతో అన్నాడు.

"లచ్మి........నువ్వు బెంగెట్టుకోకు....నీ పెళ్ళి బెమ్మాండంగా సేస్తాను ఆలమాట ఈలమాట ఇని నా మాటినడం మానకే.... వున్న ఆ అరెకరమూ అమ్మిసైనా నీ మనువు సేస్తాను...."

తనకి తెల్సు. ఆ అరెకరంతో తన పెళ్ళవదని-ఎవడు చేసుకుంటాడు!

"నిన్ను గనుచాడతాను. వస్తావేటే లచ్మి...." శెట్టిగారి దగ్గర పాలేరు కర్రిగాడడిగేడు ఓ రోజు. ఆ సమయంలో తన స్నేహితురాళ్ళు అయిదారుగురున్నారు తన పక్కన.

"ఈ కర్రిమొకాన్ని చేసోక్కడానికేం తీరిగ్గాలేను....చీ....కర్రెధవ...." కర్రెగాణ్ణి తిట్టింది తను

"పోయే గుంట .... నాకంటె ఎవడే దొరుకుతాడు నీకు ...." విసురుగా అనేస పోయాడు వాడు.

'మీ బాబెలాగ పెళ్ళి చేసేటటునేడు ఆణ్ణి ... కట్టుకో....సుకపడతావు." వరసకి

## గాథావళి :

# నెపోలియన్ ముక్కు

నెపోలియన ముక్కు రంధ్రాలు పెదగా ఉండి ముక్కు వెడల్పుగా ఉండేదట. నెపోలియన్ సైనికుల్ని నియమించేటప్పుడు గాని, ఇతర శాసన సిబ్బందిని నియమించేటప్పుడు గాని పెద్దముక్కులున్న వ్యక్తులకు ప్రాధాన్యత నిచ్చేవాడట. "ముక్కు రంధ్రాలు పెద్దవిగా ఉంటే గాలి ధారాళంగా ఊపిరితిత్తులకు అందించగలడు. తద్వారా తను అందరికంటే ఆరోగ్యవంతుడు కాగలడు"అనేవాడట



సేకరణ : కొయిలాడ సూర్యనారాయణ

చిన్నత్త రత్తమ్మ ఇగటాలుగా అంది. స్నేహితురాళ్ళందరూ గలగలా నవ్వేరు.

తన మొఖం చిన్నబోయింది.

"వూరకనే అన్నావే కోడలా. పెదరాజుగోరి పాలేరు కూతురివి. నీ బాబు నీ పెళ్ళి భూమ్మీన సెయ్యడు. ఆకాశమ్మీన సేస్తాడు" అందరూ మళ్ళీ నవ్వేరు.

చిన్నాభిన్నమైన మనసుని కూడగట్టుకుని ముడుచుకుపోయిన మొహంతో బలవంతాన నవ్వు పులుముకుని. వాళ్ళతో కల్సింది తను.

ఆ రోజు ఎంత బాధపడింది తను

తనీడుదే సూరమ్మకి నిరుడు పెళ్ళయింద. దానికిపుడు కడుపు. మరి సీతాలో. తనకంటె రెండేళ్ళు చిన్నది పెళ్ళి చేశాడు ఆల్ల బాబు. సీతాలూ. సీతాలు మొగుడూ ఎంత ఇదిగా వుంటారు. సీతాలు మొగుడూ పాలేరే. సీతాలు తండ్రీ పాలేరే. అయితే తన తండ్రి కంటె చిన్న పాలేర్లు -

తనకి పెళ్ళవలేదు.

సీతాల్నీ. రత్తాల్నీ. సూరమ్మని చూస్తుంటే తన కెందుకో దుఃఖమొస్తుంది వాళ్ళతో మాట్లాడుద్దేకానీ... ఆ మాటలు ఎందుకో మనసు చంపుకుని ఆడుద్ది వాళ్ళ దగ్గర తను "తక్కువ" అయినట్టు ఏదో తెలీని బాధ.

ఎంత మందికి తను ఇలా లోకువై పోలేదు

ఆ రోజు—

రాజుగోరి దొడ్లో తను అంట్లు తోముతోంది. ముసలి రాజుగోరి బామ్మర్ది కొడుకు శంకరం నుయ్యిదగ్గర స్నానం చేస్తున్నాడు

"ఎవే .... లచ్చి .... ఇలావచ్చి ఒకసారి వీపు రుద్దుతావే....'' అని పిలిచాడు

సచ్చగా కొలిమిలోంచితీసిన బంగారంలా వుంటాడు. పెద్దపెద్ద మీసాల్తో .... ఆరడుగుల విగ్రహం .... చిన్నపిల అరుడుసుకొనే భారీ శరీరం....

భయపడింది తను.

వెళ్ళకపోతే ఏవవుతుందో ఏటో....

ముట్టుకుంటే గుప్‌గుప్‌న సెంటువాసన కొట్టే సబ్బు అది వీపు రుద్దేసింది. చేతిలో సబ్బుని స్టీల్‌సోప్ కేసులోపెట్టి అందులో చెంబులో నీళ్ళ తీసుకుని చేతులు కడుక్కుంటోంది.

ఒక్కసారి శంకరం కళ్ళవేపు చూసింది తను.

శంకరం కళ్ళల్లో మెదిలిన చూపు చూసి అదిరిపోయింది. ఆయన చూపు చేతులు కడుక్కుంటున్నపుడు జారిపడ్డ పైట వేపు వుంది

"ఎవే అలా వదిలేసావ్, రాత్రికి రాగూడదూ ఒకసారి" జుత్తును వెనక్కి తను

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!



మచిలీపట్నం "స్పందన సాహితి సమాఖ్య" ఆధ్వర్యంలో 1-5-78 న జరిగిన "త్రివేణి" పత్రిక స్వర్ణోత్సవ సభలో ప్రసంగిస్తున్న ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి. "స్పందన" 20వ ప్రచురణ డాక్టరు పెళ్ళకూరు జయప్రద కథా సంపుటి "పచ్చని జీవితానికో నచ్చిసరూలు"ను మరియు "త్రివేణి" స్వర్ణోత్సవ సంచికను డాక్టర్ గోపాలరెడ్డి ఆవిష్కరించారు. ప్రక్కన ఉన్నవారు సభాధ్యక్షులు కళాప్రపూర్ణ శ్రీమాన్ యస్. టి. జి. వరదాచార్యులు

కుంటూ పకపక నవ్వుతున్నాడు శంకరం.

ఏవనగలదు తను

ఆతడన్న మాటల్ని తలచుకుని, తలచుకొని ఎంత ఏడ్చిందతను. తను బతుకులు ఇంత నికృష్టమైపోయినందుకు. తక్కువ కులవై. ఆళ్ళచేత మాట పడినందుకు. తండ్రిమీద ఎంత కోపమొచ్చింది తను. అంతా విని తండ్రన్న మాటలకి ఎంత ఆశ్చర్యపోయింది తను

"ఆళ్ళు పెద్దోరే... ఆళ్ళు అంటారు మనం పడాల. ఆళ్ళ దగ్గర మనం పనిసేస్తన్నాం కాని. ఆళ్ళలాగ మనం కలిగినోళ్ళంకాదు. ఆళ్ళకీ మనకి అందుకోలేని అగాదముందే కూతురా...." అని అన్నాడు తండ్రి.

"అవున్నాన్నా ఆళ్ళకి మనకీ అందుకోలేని అగాధవుంది. ఆళ్లు దేవుళ్లు... మనం... మరి మనవో...." ఆ సందేహానికి జవాబు దొరకలేదు.

ఎందుకోగాని తండ్రిని చూస్తే అసయ్యం లక్ష్మికి.

ఎన్నిసార్లు చెప్పింది. ఆ దివాణం పని మానీమని. వింటేనా?

"నీకు తెలీదే నిన్నేదో ఆళ్లు అన్నారని నేనాల్లగ్గర పని మానీసాననుకో. ఇద్దరవూ ఆకలికి మాడి సావాల్సొస్తదే. ఆ బాబుగోరి మంచికి అది మనం సెయ్యాల్సింది కాదే"

ఇదీ తండ్రి ఓదార్పు.

ముసిలి రాజుగోరు జగన్నాధరాజుగారు తప్పించి ఆ వున్న రాజుగోళ్లందరూ పోరంబోకులే. శంకరం బాబేకాదు. కుమార్రాజుగోరు దగ్గర్నుంచి ఆరి దగ్గరకు అమ్మాయిల్ని తిసికెళ్ళే "బ్రోకరు" పనిచేసే తాడుగడిదాకా అందరూ ఒకటే....

అందుకే వోగిలన్నా, వోగిలిలో మనుషులన్నా అసహ్యం లక్ష్మికి. కాని వోగిలిలో ఫేషన్లు. పెదరాజుగోరి కోడలు పద్మావతమ్మగారు వాళ్ళు కట్టే చీరెలూ. వాళ్ళు తొడగే చెప్పులు అంటే లక్ష్మికి వల్లమాలిన ప్రాణం!

వాళ్ళలా బ్రతకాలని ఒకటే కోరిక లక్ష్మికి.

ఆ కోరిక తనకి తీరదని తెల్సు. కానీ ఆ బ్రతుకునే కోరుకుంటుంది ఆ కలలే కంటుంది. కానీ ముసలి రాజుగోరి దగ్గర పన్జేసే ముసిలి పాలేరు కూతురునని జ్ఞాపకం వచ్చినపుడు మాత్రం ఆ కలలన్నీ తన ముందే కాలిపోతున్నట్టు అనిపించి కన్నీళ్లు పెట్టుకుంటుంది లక్ష్మి

చినుకులు.

చీకటి చినుకులు.

తెల్లటి మేఘాలు. చల్లటి వెన్నెల....

మల్లెపువ్వులాంటి చంద్రుడు ఏవీ కనపడలేదు ఆమెకి.

టపటప రాల్తా చినుకులు.

గభాల్న లేచి. ఆరుబయట వున్న నులక మంచాన్ని గదిలోకి లాక్కుపోయింది.

బయట సన్నగా ఈదురుగాలి, మెల్లగా వీచినగాలి రానురాను ఎక్కువై. వర్షంతో కలిసి హోరుమంది. క్రూరంగా గర్జిస్తూ మేఘాలు మేఘాల్ని చీల్చుకుంటూ తళతళ మెరిసే మెరుపులు.... భయంకరంగా దబదబా కురుస్తూ వర్షం.

ఆలోచన్లు సాగదీసుకుని, సాగదీసుకుని ఎప్పటికో రెప్పలు మూతలుపడ్డాయి లక్ష్మికి.

కురుస్తున్న వర్షంలోంచె ఆ పూట తెల్లవారింది

లక్ష్మి లేచేసరికి బాగా పొద్దుపోయినా మేఘాలు కమ్ముకోవటంవల్ల ఆ విషయం తెలీటంలేదు.

నులక మంచాన్ని ఎత్తి గోడకి ఒక ప్రక్క పెట్టి ఇలు వూడ్చి. ఆ చినుకుల్లో తడుస్తూనే బావి దగ్గర కెళ్ళి నీళ్ళు తెచ్చి పనులన్నీ చేసేసుకుని గుమ్మంలో కూర్చుంది లక్ష్మి.

కూచున్న లక్ష్మిని. కేకేసి చెప్పింది నర్సమ్మ.

"లచ్మి. పెద్దబాబు గోరికి దిగూపిరి. ఎగూపిరి గుందట.. వైజాగు నుంచి పెద డాక్టర్లొచ్చినార్ట."

"అలాగా...." అంది లక్ష్మి.

"రేత్రి తిండి తిన్నావా...." మళ్ళి అడిగింది నర్సమ్మ.

"లేదు...."

"ఆడకది అలవాటేనేవె గుంటా.... ఆ బాబుగోరి దగ్గర చిన్నప్పటినుండి పెరిగిన పేనం.... కొంచెం నిమ్మళవై తేనేగాని రాదుగానీ.... చల్తి తిను" మందలించింది నర్సమ్మ.

"అలాగవే...." చిరాగ్గ అంది లచ్మి. కానీ తిండి తిన్లేదు. గెడ్డం కింద చేయి ఆన్చి దూరంగా కొండలమీద తెరలు తెరలుగా కురుస్తున్న వానవంక, వర్షంలో తడుస్తూ అటూఇటూ పరుగెడుతున్న బోసి పిల్లలవంక, గణగణ మంటూ శబ్దం చేసుకుంటూ పోతున్న సొమ్ముల మందలవంక.

అలా చాలాసేపు చూస్తూ కూర్చుంది లక్ష్మి.

వర్షం ఏమాత్రం తగ్గలేదు. అదే వర్షం ఎంతకీ సడలకుండా బింకంగా వుంది. దూరంగా వున్న పుట్లనీ, చెట్లనీ ఒరుసుకుంటూ, తేమ వాసనని నింపుకుని తెరలు తెరలుగా గాలి పాక ముందంతా బురద.... బురద....పారుతూ పోతున్న నీళ్ళ చప్పుడు

"లచ్మి....లచ్మి...." పిలుపుకి రాటకి చేరబడిపోయి కునుకు తీస్తున్న లక్ష్మి గబుక్కున కళ్ళిప్పింది

ఒళ్ళంతా తడిసి ముద్దయిపోయి, ఖంగు ఖంగున దగ్గుతూ, తడిసిపోయిన పై గుడ్డని

డుస్తూ పళ్ళు తుడుచు కుంటున్న తండ్రి కనిపించాడు.

"వచ్చావా...." లేచి నిలబడింది లక్ష్మి

"ఎప్పుడనగా ఎళ్ళేవు....తిండీ తిప్పలూ మానేసి అలా సవ్వడమేనేటక్కడ...." తండ్రిని కసురుకుంది లక్ష్మి మనసులో ఎంతో కోపం వుందికాని తండ్రిని అంత కంటే ఎక్కువ అన్లేక పోయింది.

ఆ మాటలు వినలేదు సింహాచలం.

"బాబుగోరికి పెమాదంగా వుందే. నిన్న కోడి కూసిందనగా ఎళ్ళేనా.. తగ్గిపోద్దను కున్న జరం ఇంకా మించీసిందట, ఆలం రకీ నిదర్లేవుట.. నే నెళ్లేక సినబాబుగోరు పడుకున్నారు. అవేవో మాత్రలట బావాజీ లేచారని సెబితే.. వచ్చి ఏసీనోరు." నిన్నంబ ఏల వరకూ బాగానే వుంది. తర్వాత ఏటయిందేటో కాని.... గుండెల్లో నొప్పి.... ఒచ్చీసినాది. ఇన్నాళ్ళు బతికినా ఎరగరు మారాజు....పక్కమీద అంతెత్తులేసి కిరకిర సుట్టుకుపోయావోరు. ఇజీనారం నుంచి ఒచ్చిన డాట్టర్ నాబంనేదంటే అరి జెంటుగా రాంభద్రం బావెల్లి వైజాకునుంచి పెద్ద డాక్టేర్ని తీసుకొచ్చినారు. రేత్రంతా ఇండీపన్లూ .. మందులూ...."

"తిండ తిన్నావా...." లక్ష్మికి కావలసిన విషయం అది.

"నేదు ..." బెరుగ్గా చెప్పేడు సింహాచలం

ఎంతో ఆకలిగా తిండి తింటున్న తండ్రి వేపు చూస్తూ కూచుంది లక్ష్మి రెండు ముద్దలు నోట్లో పెట్టుకుని మరి తినలేనట్లుగా కంచాన్ని ముందుకు తోసేశాడు సింహాచలం.

"ఆకల్తో ఎలాగుంటావ్ తిను" అని చెయ్యి పట్టుకుంది. చెయ్యి వెచ్చగా తగిలింది. గుండెమీద చెయ్యివేసి చూసింది. భయంగా తండ్రి కళ్ళవేపు చూసింది.

నీ వంటిమీద వూష్టాన్ని కూడా కానుకోనేదా. సెబితే ఇనవు ఒంటి సంగతి చూసుకోవు" కళ్ళనీళ్ళు పెట్టుకుంది లక్ష్మి.

"వుత్తిదేనె. వుట్టి ఏడెనే. వూష్టంకాదు నేవే బెంగెట్టుకోకు...." కూతుర్ని అనునయించబోయేడు సింహాచలం. లాభంలేకపోయింది. అతనికి తెల్సు. ఒళ్ళు వెచ్చగా వున్నా అడపా దడపా పడ్తున్న వర్షంలో తడుస్తూ పని చెయ్యడం. రెండు రాత్రులై నిద్రపోడానిక్కూడా తీరిక లేకపోవడం. తిండి సరేసరి లేకపోవడం .... వంటికి వూష్టమొచ్చిందని తెల్సు.

రెండ్రోజులకే ఎంత నీర్సపడిపోయాడు తను.

ఒళ్ళంతా ఒకటే పీకులు .... తలంతా భాధ....కడుపులో పేగుల్ని ఎవరో నలుపుతున్నట్టు నలుపు. దగ్గు....దగ్గు....

మూలనున్న గోడకి చేరబడి ముణకుల్లో కాళ్ళు చేతుల్ని దాచుకుని పాతగుడ్డ కప్పుకుని ముంజూరు వేపు చూస్తూ కూచున్నాడు.

"మారాజు బతికి బట్టకడితేనే మన్లాంటోళ్ళకి కూడు నిలిచేది" వూరంతా పెదరాజుగోర్ని చూడ్డానికొచ్చారు. కూతురు రాలేదు. ఎందుకు రాలేదో అర్ధం కాలేదు సింహాచలానికి.

"ఈ పని ఎవర్దగ్గర సేసినా బతుకెళ్ళి పోద్ది.." లక్ష్మి చిరాగ్గా. చాలా అసహ్యంగా అంది.

"నీకు తెలీదే" ఏదో అనబోయి వూరుకున్నాడు సింహాచలం.

పెదరాజుగోరితో ఓరోజు తను 'మణిం' చేసుకున్న లక్ష్మి పెళ్ళి విషయం జ్ఞాపక


NO AGE LIMIT!
VERY LOW FEE!

# GOLDEN OPPORTUNITY!

NO COLLEGE ATTENDANCE!
FINE RESULT!

## CLASSES COMMENCE ON : 11-7-1978

1. M. B. A., M. B. M., A .M.I. B.M., B.L. & Phd.
(Any Degree Holders are eligible)
2. MYSORE B. A., B. Com. & M. A.,
(No previous School study or College study required)
3. Com. UNIVERSITY - INTER. D.Com, B. Com, B. Com (Hons) & M. Com.
(S.S.L.C, Kerala Compartmental S. S.L.C, MATRIC, S. S. C., H. S. C., P.U. C. Passed or failed are allowed.
4. AGRA B.A. & B. Com.
(Two sittings)
5. ACCOUNTANTS & AUDITORS B.Ed. & M.Ed.
(Any Degree Holders are eligible)
6. INTER ARTS, COMMERCE & P.U.C.
(S.S.L.C., S.S.C., H.S.A. Passed are eligible)
7. DELHI, MADRAS & MADURAI MATRIC
(No Previous School study required)
8. HOMOEOPATHY.
9. ACCOUNTANCY. 10. PREMATRIC
11. SERVICECOMMISSION

EFFICIENT CORRESPONDANCE COURSES! GUARANTEE CERTIFICATE WILL BE ISSUED!!

POPULAR & EFFICIENT INSTITUTE IN THE WORLD!

Recognised & Affiliated by I. A. E., I. B. A. M. & Com UNIVERSITY

For ful particulars please apply with 25 Np Stamps.

## SRI MURUGAN TUTORIAL INSTITUTE

[Estd : 21-3-1952 Govt Regd No. : 3072]

H.o : RISHIVANDIYAM, PIN : 606205, TAMILNADU.

BRANCHES : CEYLON, MALAYSIA, S. APRICA, MAVRITIUS, INDONESIA, MADRAS & SALEM.

కాలానికి నిలుస్తుంది....?
.... అందంగా!
రాలీ - ఫాన్
Rallifan
stands the test of time-beautifully
DELITE

మెయిన్ డీలరు: సోను విజన్
ఏలూరురోడ్డు. విజయవాడ-2.
SUVARNA

ఉచితము! ఉచితము!
తెల మచ్చలు
అన్నిరకాల మచ్చలను. ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును త్వరలో నే చర్మము మామూలు రంగు పొందును ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి.
వివరాలు
BHARAT AYURVEDASHRAM (M)
Post Katri Sarai (Gaya)

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి.
డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.
SUVARNA

మొచి ంది. ఆయనన్న మాటలూ జ్ఞాపకమొచ్చాయి

"ఎండల్లో అలమండలో వుంటున్న వాళ్ళచిన బాం ్కర్తులైన ప్రభాకరంగారి దగ్గర పాలేరైన సూరిగాడి సంబంధం రైటుచేసి పెళ్ళి జరిపించెద్దాం" అని అన్నారాయన. ఆ మాట తలంపుకొచ్చేసరికి ఎంతో సంతోషం వేసింది సింహాచలానికి.

"లక్ష్మి పెళ్ళయిందాకనైనా ఆయ బతకాలిరా, భగవంతుడా" అని చేతులెత్తి మనసారా మొక్కుకున్నాడు

"సిన్నలమూ... సిన్నలమూ" ఒరే బేగి పారా...." బయట్నించి వెంకడు కేక. వెంకడులోని ఆత్రుత చూసి. మూలనున్న సింహాచలం బయటకొచ్చాడు.

"పెదబాబుగోర్ని నేలకి దించేసినారు." భోరున పడుతున్న వర్షంలో తడుస్తూ పరుగెత్తాడు వెంకడు ముడుచుకుపోతున్న నరాల్ని సాగదీసుకుంటూ మారు మాటాడకుండా వాడి వెనకాతలే ఆ వర్షంలో తనూ పరుగెత్తాడు సింహాచలం.

సింహాచలం వెళ్ళేసరికి పెదబాబుగోరు పోయేరు తండ్రి పోయినపుడు ఎలా ఏడ్చేడో, కూతుర్ని తన కొదిలీసి తనని దిక్కుమాలినవాణ్ణి చేసీసిన పెళ్ళం పోయినప్పుడెలా ఏడ్చేడో .... అలాగే పెదబాబుగోరి కాళ్ళమీదపడి జాలిగా ఏడ్చేడు సింహాచలం

తర్వాత పనులు చకచకా జరిగిపోయాయి.

వర్షం పడుతూనే వుంది కాని లోగిలికి మనుషులు వుప్పెనలా వచ్చేరు. లెక్కలేనన్ని కార్లు. జీపులూ....జనం..........

జనం....జనం.

వర్షంలోనే చాలాపను పూర్తయ్యాయి అదేదో పూర్తించి బండెడు మంచిగంధపు చెక్కలు తెప్పించారు. శవం ఏమాత్రం తడవకుండా ఖరీదైన వస్త్రాలతో కప్పేరు. పెదరాజుగారికి ఆప్తులైన ముగ్గురితోపాటు సింహాచలానిక్కూడా నాలో వేపు కాడి మోసే అదృష్టానిచ్చేరు లోగిలి పెదలు.

ఆరోజు శవదహనం యిపోయాక శవంలా వచిన తండ్రి పరిస్థితికి భయపడింది లక్ష్మి.

ఇన్నాళ్ళు లోలోపల కాసిన జ్వరం ఒక్కసారి పెరదలాగ పై కుబికింది. ఆ రాత్రే సింహాచలానికి ఒంటిమీద తెలివిలేని స్థితి ఏర్పడింది. ఏవో తన్లోతాను గొణుక్కుంటున్నట్లుగా పరాకు మాటలు పులుకూలుకూ లేకుండా మూడ్రోజులలా మంచానంటుకు పోయాడు.

డాక్టరుబాబు దగ్గరకు తీసుకెల్దామన్నా. మందో, మాకో ఇప్పిద్దామన్నా కదలడానికి వీలులేకుండా "మునసష్టపు వర్షం." ఏం చెయ్యడానికీ పాలుపోక తండ్రి మంచం దగ్గరే కళ్ళల్లో నీళ్ళు నింపుకుని కూచుండిపోయింది లక్ష్మి.

చాలా సేపటికి కళ్ళు తెరచి చూశాడు సింహాచలం. చుట్టూ చీకటి. చీకటో మంచానికి చెరబడి నిద్రపోతున్న లక్ష్మి కనిపించింది. అతనికి చాలా గాభరాగా వుంది. అంతకుముందే ఓ కల వచ్చింది. ఆ కలలో సగం సగం కాలి మొరడు కట్టేసిన పెద్ద పెద్ద సింహద్వారాలు, అటూ, ఇటూ పెద్ద చావిడీలు. బాగా శిథిలమైపోయిన గోడలు....అందరూ తననే పిలుస్తున్న లోగిలిలో మనుష్యులు.. గట్టిగా కేకలు. "ఒరే సింహాచలం సింహాచలం." ఆ జనంలోంచి ఎవరో గట్టిగా కేకేసారు శవం కాలుతున్న మంటల్లోంచి "రారా. రారమ్మంటూ" భయంకరమైన పిలుపులు. "వస్తున్నా పెదబాబుగోరు, వస్తున్నా" గట్టిగా అరిచాడు మెలకువ వచ్చేసింది.

"లచ్మి.... లచ్మి...." లేని సత్తువను కూడదీసుకుని కూతుర్ని పిలిచాడు కూతురు పలకలేదు....

"నీకన్యాయం సేసాను. నీ మనువు సేయనేకపోయాను.... నా బతుకిలా కడతేరి పోతంది.. నన్నుచమించవే లచ్మి..."

ఆ మాటలే లక్ష్మితో చెబానుసుకున్నాడు. కానీ గొంతులోంచి మాటలు రాలేదు. తెలీని బానితో ఆ చీకట్లో చాలా బాధపడ్డాడు సింహాచలం.

పడుకున్న లక్ష్మికి ఎవేవో రంగురంగుల కలలు ఆ కలల్లో బొద్దంచు కోక కట్టుకొని.... కానీ అంత బొట్టు పెట్టుకొని మొగలి పూలు కుట్టుకున్న జడతో. చుక్కలా మెరిసె ముక్కున ముత్యాల నక్కుతో, బుగ్గన కాటుక బొట్టుతో పెళ్ళికూతురై సిగ్గులు నింపుకుని ఎంతో అందంగా అలంకరించిన దివాణం లోగిలి పెళ్ళి పందిర్లో పెళ్ళి పీటలమీద. పెళ్ళికొడుకు పక్క తనే ఆ పెళ్ళపడుచు-అక్షరాలా తనే...."

తెల్లవారడానికి ఇంకా రెండు మూడు గంటలుంది. పెళ్ళవలేదు మెలుకువొచ్చింది. గాభరాగా తండ్రి వంటిమీద చెయ్యి వేసి చూసింది లక్ష్మి.

ఎండలకు ఎండి. వర్షాలకు తడిసి కొమ్మలు రెమ్మలు ఎవరో కొట్టుకుపోగా మిగిలిన మాను మొదలులా చల్లగా తగిలింది సింహాచలం మేను

పగబట్టినట్లుగా బయట వర్షం పడుతూనే వుంది.

★